OFFICE OF THE SESSIONS JUDGE
GROUND FLOOR, RED HILLS, NAMPALLY, HYDERABAD-04
(hyd.msj-ts@indiancourts.nic.in, msjcourts@gmail.com)
Telephone No. 040 23442467, 04023442469

Endt. Dis.No. 6756 /2026/Admn/SJ/Hyd Dt.13-11-2026

Communicated the Hon'ble High Court's ROC.No.2505/SO/2026 dt 06-11-2026.

FAC. Sessions Judge,
Hyderabad.
Sessions Judge
Hyderabad

To:

All the Judicial Officers of this unit. } through email

Copy to

1. The Sr.Supdt(Judicial Section), S.J. Court, Hyderabad.
2. The District System Administrator of the Court of the Sessions Judge, Hyderabad (with a direction to circulate the same to all Judicial Officers through official email and to place the same in the official website).

R.N.I. No. TELMUL/2016/73158
HSE No. 1051/2026-2028

తెలంగాణ రాజపత్రము

THE TELANGANA GAZETTE

PART IV-B EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, SATURDAY, OCTOBER 31, 2026.

TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

తెలంగాణ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి

2026 అక్టోబర్, 31వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును భారత రాజ్యాంగపు 348 (3) వ ఆర్టికల్ క్రింద తెలుగులో అధికారిక పాఠముగా అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

2026లోని 1వ అధ్యాదేశము

భారత ప్రజారాజ్యపు డెబ్భై ఏడవ సంవత్సరములో తెలంగాణ గవర్నరు ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) చట్టము, 1984ను ఇంకనూ సవరించుటకైన అధ్యాదేశము.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) చట్టము, 1984ను 2021లోని 3వ చట్టము ద్వారా

Dt. 12 / 11 / 2026
Check and Putup
FAC, Sessions Judge
Hyderabad
12 NOV 2026
14407

సవరించబడింది, అందువలన తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ సేవ మరియు తెలంగాణ న్యాయ సేవా సభ్యుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచినందున;

గౌరవ సర్వోన్నత న్యాయస్థానము 1989లోని డబ్ల్యు.పి.(సీ) నెం.1022లో 2026 జులై 22వ తేదీ నాటి తన మధ్యంతర ఉత్తర్వులో, రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత ఉన్నత న్యాయస్థానములను సంప్రదించి న్యాయాధికారుల ప్రస్తుతమున్న పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచుటను 2026 మార్చి 31వ తేదీ నుండి అమలులోనికి తీసుకురావాలని, మరియు న్యాయస్థానంచే మంజూరు చేయబడిన తాత్కాలిక ఉపశమనమును ఆ తేదీన పదవీ విరమణ చేసిన లేక ఆ తరువాతి తేదీన పదవీ విరమణ చేయవలసిన అధికారులకు పొడిగించబడెనని మరియు ఇప్పటికే పదవీ విరమణ చేసిన ఆ అధికారుల విషయంలో, వారి, సమ్మతితో పెంచిన పదవీ విరమణ వయసు వచ్చు వరకు, సర్వీసులో కొనసాగవలెనని ఆదేశించినందున;

2026 ఆగష్టు 5వ తేదీ నాటి తన మధ్యంతర ఉత్తర్వులో, గౌరవ సర్వోన్నత న్యాయస్థానము అట్టు వయసు పెంచుటను నిరాకరించటానికి రాష్ట్రప్రభుత్వాలు ఆరోపించిన కారణాలు ప్రాథమికంగా సమర్థించలేనివిగా ఉన్నాయని పేర్కొన్నది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు నిర్ణయించిన పదవీ విరమణ వయసు ప్రభావానికి లోనుకాకుండా, పైన పేర్కొన్న ఉత్తర్వులో నిర్దిష్టపరచిన అంశాలను వారి ప్రస్తుత పదవీ విరమణ వయసులను దృష్టిలో ఉంచుకొని న్యాయాధికారుల పదవీ విరమణ వయసును అర్హులైన రెండు సంవత్సరాలకు పెంచుటను తిరిగి పరిశీలించమని మరియు పూర్తి స్థాయి ధర్మాసనం తీర్మానాలు మరియు అవి ఏ స్థాయిలో

ఉన్నాయో వాటి నివేదికలతో పాటు సంబంధిత ఉన్నత న్యాయస్థానాలను సంప్రదించి రెండు వారాలలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోమని వారిని కోరింది.

గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము యొక్క రిజిస్ట్రార్ జనరల్ 2026 ఆగస్టు 19వ తేదీ నాటి ఆర్ఓసి నెం.702/ఎస్ఓ/2021 ద్వారా, న్యాయాధికారుల పదవీ విరమణ వయసు పెంచుటను గురించిన విషయమును గౌరవనీయ న్యాయమూర్తులతో కూడిన పూర్తి ధర్మాసనం ముందు ఉంచబడిందని తెలియజేసారు మరియు అది తెలంగాణ రాష్ట్రంలోని న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచమని తెలంగాణ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు తీర్మానించింది మరియు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధం చేయు) చట్టము, 1984లోని 3వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1ఏ)కు అవసరమైన సవరణలను చేయమని అభ్యర్థించినందున;

2026 సెప్టెంబర్ 1వ తేదీ నాటి తన ఉత్తర్వులో, గౌరవ సర్వోన్నత న్యాయస్థానము న్యాయ సేవకు ఉన్న ప్రత్యేకమైన రాజ్యాంగపరమైన స్థానమును మరియు సమర్థవంతమైన న్యాయ పాలనను అందించుటకు అనుభవజ్ఞులైన న్యాయాధికారులను కొనసాగించుట అవసరమని పునరుద్ఘాటించింది, దానిలో నిర్దిష్టపరచిన ఇతర రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రంలోని న్యాయాధికారుల వయస్సును అరవై ఒక్క సంవత్సరాల నుండి అరవై రెండు సంవత్సరాలకు పెంచు సిఫారసును తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నమోదు చేసింది. 05.08.2026 మరియు 01.09.2026వ తేదీల నాటి తన ఉత్తర్వులను

దృష్టిలో ఉంచుకొని, అట్టి పెంపుపై ఇది వరకే ఏదైనా నిర్ణయం తీసుకున్న తిరిగి పరిశీలించమని మరియు రెండు వారాల లోపల తగిన నిర్ణయమును అనుకూలంగా తీసుకోమని మరియు పాటింపు నివేదికను సమర్పించమని ఆదేశించినందున;

గౌరవ భారత సర్వోన్నత న్యాయస్థానము యొక్క ఆదేశములను మరియు గౌరవ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం యొక్క పూర్తి స్థాయి ధర్మాసనం సిఫారసును దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ రాష్ట్రంలో పని చేయుచున్న న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును ప్రస్తుతమున్న 61 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు 31.03.2026 నుండి అమలులోనికి వచ్చే విధంగా పెంచవలెనని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినందున;

తదనుగుణంగా, ప్రభుత్వము తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) చట్టము, 1984 (1984లోని 23వ చట్టము)ను తగిన విధంగా సవరించుటకు నిర్ణయించినందున;

పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలెనని నిర్ణయించినందున;

రాష్ట్రశాసనమండలి ప్రస్తుతం సమావేశంలో లేనందున మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన అవసరమేర్పడినదని తెలంగాణ గవర్నర్ అభిప్రాయపడినందున;

భారత రాజ్యాంగంలోని 213వ ఆర్టికల్‌లోని క్లాజ్ (1) ద్వారా ఇవ్వబడిన అధికారములను వినియోగించుచూ, గవర్నర్ ఇప్పుడు ఈ క్రింది అధ్యాదేశమును జారీ చేయుచున్నారు:-

సంగ్రహ నామము మరియు ప్రారంభము.

1. (1) ఈ అధ్యాదేశమును తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) (సవరణ) అధ్యాదేశము, 2026 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2026 మార్చి 31వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

3వ సెక్షన్‌కు సవరణ. 1984లోని 23వ చట్టము.

2. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధము చేయు) చట్టము, 1984లోని 3వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1ఏ)లో "అరవై ఒక్క సంవత్సరములు" అను పదబంధమునకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదబంధమును ఉంచవలెను.

పరివర్తన సంబంధిత నిబంధనలు.

3. (1) ఈ అధ్యాదేశంలో ఏమున్నప్పటికీ, అరవై రెండు సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును పెంచు ప్రయోజనంను 2026 మార్చి 31వ తేదీన లేదా తరువాత పదవీ విరమణ పొందిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ సేవ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ సభ్యులకు వర్తింపజేయవలెను, అయితే తెలంగాణ గెజెట్‌లో ఈ అధ్యాదేశంను ప్రచురణ చేయు తేదీకి ముందే వారు పదవీ విరమణ చేసి ఉండవలెను.

(2) సబ్-సెక్షన్ (1)లో పేర్కొన్న అధికారులు ఆ న్యాయ సంబంధమైన పదవిలో తిరిగి చేరుటకు ఐచ్ఛికమును ఇవ్వవలెను, అయితే, వారు కేంద్ర ప్రభుత్వము లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వములోని లాభదాయకమైన ఏదైనా ఇతర పదవికి తదుపరి నియామకం పొందరాదు లేదా నియమించబడ రాదు.

(3) న్యాయ సంబంధమైన పదవిలో తిరిగి చేరుటకు సబ్-సెక్షన్ (2) క్రింద ఐచ్ఛికమును వినియోగించుకున్న అధికారి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంచే ఆ అధికారుల యోగ్యత మరియు పని తీరును సమీక్ష చేయుటకు మరియు ఇది వరకే తీసుకున్న పదవీ విరమణానంతర ప్రయోజనాలు, ఏవైనా ఉంటే, వాటిని అప్పగించుటకు లోబడి, వేతనము, సీనియారిటీ మరియు సర్వీస్‌లో కొనసాగుట వంటి పర్యవసాన ప్రయోజనాలన్నింటితో తిరిగి నియమించబడవలెను, మరియు ఈ అధ్యాదేశం ద్వారా సవరించినట్లుగా, ప్రధాన చట్టంలోని 3వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1ఏ) క్రింద నిర్ధారించిన పదవీ విరమణ తేదీ వరకు సర్వీస్‌లో కొనసాగుటకు వారు హక్కును కలిగి ఉండవలెను.

శివ ప్రతాప్ శుక్లా,
తెలంగాణ గవర్నరు.

బి. పాపి రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ వ్యవహారములు, శాసనవ్యవహారములు
మరియు న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT
TELANGANA LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.

R.N.I. No. TELMUL/2016/73158
HSE No. 1051/2026-2028

[Price : Rs. 9-00 Paise.

Registrar General
03 NOV 2026
50
VERIFY & PUT

తెలంగాణ రాజపత్రము

THE TELANGANA GAZETTE

PART IV-B EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 1] HYDERABAD, SATURDAY, OCTOBER 31, 2026.

TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 31st October, 2026 being published under article 348 (3) of the Constitution of India for general information:-

TELANGANA ORDINANCE No. 1 OF 2026

Promulgated by the Governor in the Seventy-seventh Year of the Republic of India.

AN ORDINANCE FURTHER TO AMEND THE TELANGANA PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPERANNUATION) ACT, 1984.

Whereas, the Telangana Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 was amended in the year 2021 by Act No.3 of 2021, whereby the age of superannuation of the Members of the Telangana State Higher Judicial Service and Telangana State Judicial Service was enhanced from 60 years to 61 years;

And whereas, the Hon'ble Supreme Court of India, by its interim order, dated 22.07.2026 in W.P.(C) No.1022 of 1989, directed that any enhancement of the age of superannuation of Judicial Officers from the existing 60 years to 62 years as decided upon by the State Governments in consultation with the respective High Courts shall take effect from 31.03.2026 and extend to officers who retired, or would have retired but for the interim relief granted by the Court, on or after that date, and that officers who had already retired shall, with their consent, be reinstated and continued in service until the enhanced age of superannuation;

And whereas, the Hon'ble Supreme Court, by its interim order, dated 05.08.2026, observed that the reasons assigned by the State Governments for declining such enhancement were, prima facie, untenable, and called upon them to reconsider enhancement of the age of superannuation of Judicial Officers to sixty-two years, having regard to their respective existing ages of superannuation and the factors specified in the said order, uninfluenced by the age of superannuation prescribed for other Government employees, and to take independent decisions in consultation with the respective High Courts within two weeks, with appropriate Full Court Resolutions and status reports;

And whereas, the Registrar General of the Hon'ble High Court for the State of Telangana, vide ROC.No.702/SO/2021, dated 19.08.2026, has informed that the subject matter of the enhancement of age of superannuation of the judicial officers has been placed before the Full Court of the Hon'ble Judges and it is resolved to recommend the Government of Telangana to enhance the age of superannuation of the judicial officers in the State of Telangana from 61 years to 62 years and requested to carry necessary amendments to sub-section (1A) of section 3 of

the Telangana Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 (Act No.23 of 1984).

And whereas, the Hon'ble Supreme Court, by its order, dated 01.09.2026, reiterated the distinct constitutional position of the judicial service and the need to retain experienced Judicial Officers for the efficient administration of justice, recorded the recommendation of the High Court for the State of Telangana to enhance the age of superannuation of Judicial Officers from sixty-one years to sixty-two years, and directed the State of Telangana, along with the other States and Union Territories specified therein, to reconsider any decision already taken or take an appropriate decision on such enhancement, in the light of its orders, dated 05.08.2026 and 01.09.2026, positively within two weeks and submit a compliance report;

And whereas, in view of the directions of the Hon'ble Supreme Court of India and the recommendation of the Full Court of the Hon'ble High Court for the State of Telangana, the Government of Telangana has decided to enhance the age of superannuation of Judicial Officers serving in the State of Telangana from the existing 61 years to 62 years with effect from 31.03.2026;

Accordingly, the Government has decided to amend the Telangana Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 (Act No. 23 of 1984) suitably;

And whereas, it has been decided to give effect to the above decision immediately;

And whereas, the Legislature of the State is not now in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

Short title and commencement.

1. (1) This Ordinance may be called the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Ordinance, 2026.

(2) It shall be deemed to have come into force with effect on and from the 31st day of March, 2026.

Amendment of section 3. Act No.23 of 1984.

2. In the Telangana Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984, in section 3, in sub-section (1A), for the expression "sixty one years", the expression "sixty-two years" shall be substituted.

Transitional provisions.

3. Notwithstanding anything contained in this Ordinance,-

(1)The benefit of enhancement of the age of superannuation to sixty-two years shall extend to members of the Telangana State Higher Judicial Service and the Telangana State Judicial Service who superannuated on or after the 31st day of March, 2026, but before the date of publication of this Ordinance in the Telangana Gazette.

(2) The officers referred to in sub-section (1) shall be given an option to rejoin judicial office, provided that, after their superannuation, they have not obtained subsequent employment or been appointed to any other office of profit under the Union Government or any State Government.

(3) An officer who exercises the option under sub-section (2) to rejoin judicial office shall, subject to assessment of the officer's suitability and performance by

the High Court for the State of Telangana and surrender of post-retirement benefits, if any, already received, be reappointed with all consequential benefits of pay, seniority and continuity in service, and shall be entitled to continue in service until the date of superannuation determined under sub-section (1A) of section 3 of the principal Act, as amended by this Ordinance.

SHIV PRATAP SHUKLA,
Governor of Telangana.

B. PAPI REDDY,
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs and Justice,
Law Department.

HIGH COURT FOR THE STATE OF TELANGANA :: HYDERABAD

*****

Endt. Roc.No.2505/SO/2026 **Dt. 06 .11.2026**

"COMMUNICATED"

REGISTRAR GENERAL

To

1. The Prl. Secretary to the Hon'ble the Chief Justice, High Court for the State of Telangana, Hyderabad.
2. All the P.Ss to the Hon'ble Judges, High Court for the State of Telangana, Hyderabad.
3. All the Registrars, High Court for the State of Telangana, Hyderabad.
4. All the Unit Heads in the State of Telangana.
5. The Member Secretary, Telangana State Legal Services Authority, Hyderabad.
6. The Director, Mediation and Arbitration Centre, Hyderabad.
7. The Director, Telangana State Judicial Academy, Secunderabad.
8. The President, Telangana State Judicial Officers Association, Hyderabad.
9. The Section Officers, B.Spl. Section, Library Section & B Section, High Court for the State of Telangana.